మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 93474 45050

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :29 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 25-06-2024 పేజీలు :4 వెల : 2రూ

# హైదరాబాద్‌లో రహదారుల విస్తరణ



**నమస్తే హైదరాబాద్ : :** ఇతర అవసరాలకు రక్షణ శాఖ భూములు 2,500 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గారిని ముఖ్యమంత్రి రేవంత్ అనుముల గారు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా రక్షణ శాఖ మంత్రి గారిని కలిసి అందుకు సంబంధించిన వివరాలను అందజేశారు.

రావిరాల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వానికి చెందిన 2,462 ఎకరాల భూములను ఇమారత్ పరిశోధన కేంద్రం (ఆర్‌సీఐ) ఉపయోగించుకుంటున్న విషయాన్ని సీఎం గారు రక్షణ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

అలాగే, వరంగల్ నగరానికి గతంలోనే సైనిక్ స్కూల్ మంజూరు చేసినా గత రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణపరంగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ముఖ్యమంత్రి వివరించారు. ప్రస్తుతం వరంగల్ సైనిక్ స్కూల్ అనుమతుల గడువు ముగిసిన కారణంగా వాటిని పునరుద్ధరించాలని లేదా కొత్తగా మంజూరు చేయాలని కోరారు.

ముఖ్యమంత్రి గారి వెంట ఉన్న లోక్ సభ ఎంపీలు మల్లు రవి, రఘురామిరెడ్డి, బలరాం నాయక్, సురేష్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, కడియం కావ్య, గడ్డం వంశీ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి ఉన్నారు.

# బీజేపీకి ఊహించని షాక్..



**నమస్తే హైదరాబాద్ :** గతంలో బీజేపీ , ఒడిశాలోని బీజేడీ పార్టీలు సహజీవనం చేశాయి. కానీ.. ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవు. బీజేడీతో సంబంధాలు తెంపుకొని.. ఈసారి ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే రంగంలోకి దిగింది. సుదీర్ఘకాలం నుంచి సీఎంగా కొనసాగించిన నవీన్ పట్నాయక్‌క బ్రేకులు వేసి.. ఆ పార్టీ అక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలోనే.. నవీన్ పట్నాయక్ తన రాజ్యసభ ఎంపీలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జూన్ 27వ తేదీ నుంచి పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కానున్న తరుణంలో.. బీజేపీకి మద్దతు ఇవ్వొద్దని, రాజ్యసభలో బలమైన ప్రతిపక్షంగా ఎదగాలని సూచించారు. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన అంశాలను తగిన రీతిలో లేవనెత్తాలని చెప్పారు. జూన్ 24న తన రాజ్యసభ ఎంపీలతో నిర్వహించిన సమావేశంలో నవీన్ పట్నాయక్ ఈమేరకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశం అనంతరం బీజేడీ రాజ్యసభ ఎంపీ సస్మిత్ పాత్రా (%ఋఖంఎథ్రూఘ్‌తీఖు%) మాట్లాడుతూ.. బీజేడీ ఎంపీలు ఈసారి కేవలం రాష్ట్ర సమస్యలపై మాట్లాడటమే కాదు, కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఒడిశా ప్రయోజనాలని విస్మరిస్తే ఆందోళనకు దిగాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. ప్రత్యేక హెూదా డిమాండ్‌తో పాటు పేలవమైన మొబైల్ కనెక్టివిటీ, మితంగా ఉన్న బ్యాంకు శాఖల సమస్యల్ని కూడా లేవనెత్తుతారని అన్నారు. బొగ్గు రాయల్టీని సవరించాలన్న ఒడిశా డిమాండ్‌ను గత 10 ఏళ్లుగా కేంద్రం విస్మరించిందని.. దీని వల్ల రాష్ట్ర ప్రజలకు సరైన వాటా దక్కకుండా పోతోందని చెప్పారు. ఇకపై తాము బీజేపీకి మద్దతు ఇవ్వమని.. ప్రతిపక్షంగానే కొనసాగుతామని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎంతవరకైనా వెళ్తామన్నారు. ఒడిశా డిమాండ్లను ఎన్డీఏ ప్రభుత్వం విస్మరిస్తే.. బలమైన, శక్తివంతమైన ప్రతిపక్షంగా వ్యవహరించాలని తమ అధ్యక్షుడు కోరారని పేర్కొన్నారు.

## తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన మాజీ సీఎం కేసీఆర్




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్ రావు 2011లో రైల్‌రోకో సందర్భంగా తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదయిందని తప్పుడు కేసు అని, తాను రైల్‌రోకోలో పాల్గొనలేదని కోర్టుకు వివరించారు. రైల్ రోకో కేసులో తనను 15వ నిందితుడుగా చేర్చారని పేర్కొన్నారు. కాగా కేసీఆర్ పిటిషన్‌పై రేపు (మంగళవారం) తెలంగాణ హైకోర్టులో విచారణ జరగనుంది.

# తెలంగాణలో సుస్థిర పాలన అందిస్తున్నాం..



**నమస్తే హైదరాబాద్ :** ఢిల్లీ: కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీతో తెలంగాణ రోడ్లు రహదారుల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఈరోజు(మంగళవారం) సమావేశం అయ్యారు. ఈ సమావేశం కాసేపటి క్రితమే ముగిసింది. తెలంగాణలో ఓటు షేర్ పెంచుకున్నాం.. సుస్థిర పాలన అందిస్తున్నామని అన్నారు. 2018 నుంచి రీజనల్ రింగ్ రోడ్ పై చర్చ జరుగుతుంది కానీ ముందుకు కదలడం లేదని చెప్పారు. రీజనల్ రింగ్ రోడ్ ఎన్నికల కోడ్ వల్ల ఆలస్యం అయ్యిందన్నారు. హైదరాబాద్ విజయవాడ రహదారిని 6 లైన్ల రహదారిగా మార్చాలన్నారు. రోజుకూ 60 వేల వాహనాలు తిరుగుతాయని, 370 చోట్ల ప్రమాద జోన్లను గుర్తించినట్లు తెలిపారు. త్వరగా హైదరాబాద్ విజయవాడ రహదారిని 6 లైన్ల రహదారి పనులు చేపట్టాలని కోరామన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు కోసం ప్రత్యేక సమావేశం పెడతామని చెప్పారని అన్నారు. రాష్ట్రంలో 16 రోడ్లు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. నూతన జాతీయ రహదారుల కోసం మరో సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఉప్పల్ ఘాట్ కేసర్ ఫ్లై ఓవర్ టెండర్లు రద్దు చేసి కొత్త టెండర్లు పిలవాలని అధికారులకు ఆదేశించామన్నారు. తెలంగాణ అభివృద్ధికి సహకరిస్తామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తెలిపారన్నారు కేంద్రమంత్రి బండి సంజయ్‌ను మర్యాద పూర్వకంగా కలుస్తామని, రేపు కిషన్ రెడ్డిని కలుస్తామని తెలిపారు. భుపెంద్ర యాదవ్‌తో అటవీ పర్యావరణ అనుమతుల గురించి చర్చిస్తామన్నారు. రేపు తెలంగాణ ఎంపీల ప్రమాణస్వీకారానికి హాజరవుతునట్లు తెలిపారు. తాను అభివృద్ధి పనుల కోసం వచ్చానని స్పష్టం చేశారు. నేషనల్ హైవే నిధులు ఎక్కువగా తెలంగాణకు ఇవ్వాలని కోరామన్నారు. వచ్చే మూడేళ్ల రీజనల్ రింగ్ రోడ్డు, విజయవాడ హైదరాబాద్ 6 లైన్ల రహదారిని పూర్తి చేస్తామని తెలిపారు.

# 2024-25 ఆర్థిక సంవత్సరంలో

## బీఎల్‌సీ మోడల్‌లో తెలంగాణకు 2.70 లక్షల ఇళ్లు

## మంజూరు చేయాలని మనోహర్ లాల్ ఖట్టర్ గారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విజ్ఞప్తి



**నమస్తే హైదరాబాద్ :** 2024-25 ఆర్థిక సంవత్సరంలో బీఎల్‌సీ మోడల్‌లో తెలంగాణకు 2.70 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ గారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విజ్ఞప్తి చేశారు. నిరుపేదలకు వారి సొంత స్థలాల్లో 25 లక్షల ఇళ్లు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి గారు కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ గారిని ఆయన నివాసంలో కలిసి రాష్ట్రంలో తాము నిర్మించ తలపెట్టిన 25 లక్షల ఇళ్లలో 15 లక్షలు ఇళ్లు, పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలోకి వస్తాయని, వాటిని లబ్ధిదారు ఆధ్వర్యంలోని వ్యక్తిగత ఇళ్ల నిర్మాణం (బీఎల్‌సీ) పద్ధతిలో నిర్మించనున్నట్లు తెలిపారు. అలాగే, వరంగల్, కరీంనగర్ పట్టణాల్లో స్మార్ట్ సిటీ మిషన్ కింద చేపట్టే పనులు పూర్తి కాలేదని తెలియజేస్తూ, మిషన్ కాల పరిమితి వచ్చే జూన్ 30తో ముగుస్తున్నందున ఆ గడువును జూన్ 2025 వరకు పొడిగించాలని ముఖ్యమంత్రి గారు విజ్ఞప్తి చేశారు.

స్మార్ట్ సిటీస్ మిషన్ కింద వరంగల్‌లో రూ.518 కోట్ల వ్యయంతో చేపట్టిన మరో 66 పనులు, కరీంనగర్‌లో రూ.287 కోట్ల వ్యయంతో చేపట్టిన 22 పనులు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రి గారికి వివరించారు.

# ఢిల్లీలో సీఎం రేవంత్ బిజీ బిజీ..



**నమస్తే హైదరాబాద్ :** న్యూఢిల్లీ, జూన్ 24: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం తన ఢిల్లీ పర్యటనలో భాగంగా బిజీ బిజీగా సాగుతుంది. అందులో భాగంగా కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఈ ఆర్థిక సంవత్సరంలో బీఎల్‌సీ మోడల్‌లో తెలంగాణకు 2.70 లక్షల

2లో

# ఢిల్లీలో సీఎం రేవంత్ బిజీ బిజీ..

ఇళ్లు మంజూరు చేయాలని కేంద్రమంత్రి ఖట్టర్‌కు సీఎం విజ్ఞప్తి చేశారు. అలాగే నిరుపేదలకు వారి సొంత స్థలాల్లో 25 లక్షల ఇళ్లు నిర్మించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిన విషయాన్ని మంత్రి ఖట్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఇక రాష్ట్రంలో తాము నిర్మించదలచిన 25 లక్షల ఇళ్లలో 15 లక్షల ఇళ్లు పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలోకి వస్తాయని.. వాటిని లబ్ధిదారు ఆధ్వర్యంలోని వ్యక్తిగత గృహ నిర్మాణం (బీఎల్‌సీ) పద్ధతిలో నిర్మించనున్నట్లు కేంద్ర మంత్రికి రేవంత్ వివరించారు.ప్రధానమంత్రి ఆవాస యోజనను (పట్టణ) – పీఎంఏవై(యూ) కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం తీసుకున్నందున, ఈ ఆర్థిక సంవత్సరానికి పీఎంఏవై (యూ) కింద మంజూరు చేసే ఇంటి నిర్మాణ వ్యయం తాలుక నిధులు పెంచాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రిని సీఎం రేవంత్ కోరారు. ఇక రాష్ట్రంలో తాము నిర్మించే ఇళ్లను పీఎంఏవై (యు) మార్గదర్శకాల ప్రకారం నిర్మిస్తామని కేంద్ర మంత్రికి తెలిపారు. పీఎంఏవై(యూ) కింద ఇప్పటి వరకు తెలంగాణకు 1,59,372 ఇళ్లు మంజూరు చేసి.. రూ. 2,390.58 కోట్ల గ్రాంట్ కింద ప్రకటించారని కేంద్రమంత్రికి సీఎం రేవంత్ గుర్తు చేశారు. అయితే పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి కోరారు.

# గోపనపల్లి తండా పెద్ద చెరువును సందర్శించిన డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్ రెడ్డి

## గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్ (శేరిలింగంపల్లి) :గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండా లో గల పెద్ద చెరువులోకి చేరిన కాలుష్యం కారణంగా చేపలు చనిపోయాయి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్ రెడ్డి దృష్టికి తీసుకొని రాగా ఈ రోజు చెరువుని సందర్శించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామం నుంచి వెలువడే కలుషిత నీరు నేరుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా చెరువులోకి విడిచారని, దీంతో చేపలు మృతి చెందాయని అన్ని అన్నారు. కలుషిత నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని వాపోయారు.దీనిపై డిప్యూటీ కమీషనర్ రజినీకాంత్ రెడ్డి స్పందిస్తూ గ్రామం నుంచి వెలువడే కలుషిత నీరు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా చెరువులోకి వచ్చే మురుగు నీటి నిర్మూలనకు శాశ్వత పరిష్కారినికి తగిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు .మత్స్యకారులకు న్యాయం జరిగేలా చూస్తా అన్ని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్,గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి , సీనియర్ నాయకులు,నర్సింగ్ నాయక్,శేఖర్,రంగస్వామి, రంగస్వామి, మహేష్ ,నగేష్, విక్రమ్, టింకు,గోవర్ధన్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం ల ఆశీర్వాదం తీసుకున్న జగదీశ్వర్ గౌడ్



నమస్తే హైదరాబాద్ (శేరిలింగంపల్లి ) : శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి .ఏ.రేవంత్ రెడ్డి ని, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నివాసంలో కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుగా జగదీశ్వర్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ,ఆరోగ్యకరమైన జీవితంతో,నీ ప్రతి అడుగు ప్రజలకు మంచి జరిగేలా,నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని జగదీశ్వర్ గౌడ్ కి సూచించారు.

# సోమన్న ఆలయం ప్రధాన అర్చకులుగా లక్ష్మన్న శర్మ



నమస్తే హైదరాబాద్ ( పాలకుర్తి ప్రతినిధి): శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులుగా పదోన్నతి పొందిన దేవగిరిలక్ష్మన్న శర్మ కి ఉత్తర్వుల కాఫీని అందజేసిన ఆలయ ఈ.ఓ లక్ష్మిప్రసన్న. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు మాట్లాడుతూ నా బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, సూపరింటెండెంట్ ,ఈఓ పాల్గొన్నారు.

# విష్ణుపురి ఎన్క్లేవ్ హ్యాట్రిక్ అధ్యక్షునిగా ఉమామహేశ్వర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

- వరుసగా మూడవసారి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న కాలనీ సభ్యులు
- కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించిన బండి సతీష్ గౌడ్



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): నిరంతరం కాలనీ అభివృద్ధి కొరకు కృషి చేస్తూ కాలనీ సభ్యుల శ్రేయస్సు ముఖ్యమని నూతన అధ్యక్షుడు వేముల ఉమామహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం పీర్జాదిగూడ నగర పరిధిలోని 16వ డివిజన్ విష్ణుపురి ఎన్ క్లేవ్ కాలనీలో కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వరుసగా మూడవసారి వేముల ఉమామహేశ్వర్ రెడ్డి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్థానిక కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో కాలనీని మరింతగా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కాలనీ దినదినాభివృద్ధి చెందుతుంది కాబట్టి మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి సారించి డ్రైనేజీ, విద్యుత్తు, మంచినీటి, రోడ్లు తదితర సమస్యలపై త్వరలోనే కార్పొరేటర్ తో చర్చించి సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రాబోయే వర్షాకాలంలో కాలనీలో నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకునే విధంగా కార్యాచరణ రూపొందిద్దామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను మాజీ వార్డు సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండి సతీష్ గౌడ్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బండి సతీష్ గౌడ్ మాట్లాడుతూ... కాలనీ అభివృద్ధి కొరకు శాయశక్తుల కృషి చేస్తానని, మౌలిక వసతుల పరిష్కారానికి కమిటీ సభ్యులందరి ఆధ్వర్యంలో త్వరలోనే మేయర్, కమిషనర్ లను కలసి సమస్యలను పరిష్కరించే విధంగా కోరుదామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కమిటీ అధ్యక్షులుగా వేముల ఉమామహేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా జి.పాండు, ఉపాధ్యక్షులుగా సిహెచ్ మహేందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా జి. సత్యం, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మధుసూదన్ రెడ్డి, ఎం. రాజేందర్, కోశాధికారిగా ఎం. కిరణ్ కుమార్, సలహాదారులుగా పి. బాలరాజు, కె యాదగిరి చారి, ఆనంద్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జానీ భాష, నందయ్య, జి. సత్యనారాయణ,ఎస్. లింగయ్య, లక్ష్మణ్ నాయక్, ఎస్. నరసింహ, మల్లేష్, రామ్మూర్తి లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీపాద ఎంక్లేవ్ అధ్యక్షులు ఎడవల్లి రఘువర్ధన్ రెడ్డి, భాస్కర్, పలువురు కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రామోజీ రావును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి....

## అయన మరణం దేశానికే తీరని లోటు





నమస్తే హైదరాబాద్, (శేరిలింగంపల్లి ) : చందానగర్ డివిజన్ పరిధిలోని జి ఎస్ ఎమ్ మాల్ మధుర బంకేట్ హాల్ లో పటాన్ చెరువు ,శేరిలింగంపల్లి, మియాపూర్, బీహెచ్ఈఎల్ కమ్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్గీయ ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు సంస్మరణ సభలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, కమ్మసంఘం సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఈనాడు గ్రూపు సంస్థల అధినేత చెరుకూరి రామోజీ రావు మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఆయన మరణం చాలా బాధాకరమని. తెలుగు ప్రజలకే కాదు దేశానికి తీరని లోటు అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. జీవితంలో ఎన్నిఒడిదోడుకులు ఎదురైన తాను ఎంచుకున్న ప్రతి రంగంలో విజయం సాధించిన పద్మ విభూషన్ అవార్డు గ్రహీత చెరుకూరి రామోజీ రావును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూనే తన సంస్థల ద్వారా ప్రత్యక్షంగా , పరోక్షంగా లక్షలాది మందికి జీవనోపాధి కల్పించిన ఘనత రామోజీరావుకే దక్కుతుందని, దేశానికి అన్నం పెట్టే రైతులకు అన్ని విధాలుగా చేదోడువాదోడుగా ఉంటూ వారికి సలహాలు ఇచ్చేందుకు అన్నదాత పత్రిక ను స్థాపించి కోట్లాది రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. రామోజీ ఫిలిం సిటీ ని నిర్మించి ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకురావడం తెలుగు వారందరికీ గర్వకారణమన్నారు.తెలుగు మీడియా రంగంలో తనకంటూ ఒక అధ్యాయాన్ని లిఖించుకున్నరు శ్రీ రామోజీ రావు గారు. ఈనాడు దినపత్రిక ద్వారా తన కలంతో ఒక సమాజాన్ని ప్రభావితం చేసిన ఆయన ఇక లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనటువంటిది. ఆ మహనీయుడి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను. అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించారు. సమాజ హితం కోసం మీడియా ద్వారా కృషి చేశారు.ఏ రంగంలో అడుగుపెట్టినా.. తనదైన ముద్ర వేశారు. ప్రతి వ్యాపారంలో అగ్రగామిగా నిలిచారు. ఒక చిరుద్యోగిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన రామోజీ రావు.. వేల మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగారు అని. ఎంతో మంది కుటుంబాల్లో వెలుగు నింపారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు బండి రమేష్, పఠాన్ చెరువు కమ్మసంఘం అధ్యక్షులు తాళ్లూరి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి కొల్లి వెంకటేశ్వర రావు, కోశాధికారి పాపారావు , మరియు విజేత సూపర్ మార్కెట్ ఎండి జగన్మోహన్ రావు , సుబ్బారావు, అడపా రామారావు, రాఘవేంద్రరావు, నరేంద్ర ప్రసాద్ , సూర్యనారాయణ,ప్రసాద్, మండవ వేణు, బాలకృష్ణ ,చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# 47 డివిజన్ బూడిదగడ్డ ప్రాంతంలో కాలువ మరమ్మత్తులు



నమస్తే హైదరాబాద్ (హనుమకొండ ప్రతినిధి): పశ్చిమ నియోజకవర్గం కాజిపేట్ మండలం 47 డివిజన్ లో బూడిది గడ్డ ప్రాంతం గత రెండు సంవత్సరాల నుండి అక్కడ నూతనంగా నిర్వహించిన మురికి కాలువలు శానిటేషన్ పనులు జరగలేదని చిన్న వర్షం వస్తే ఆ ప్రాంతం నీళ్లలో మునిగిపోవడం జరిగింది రానున్నది వర్షాకాలం దృశ్య ఈ సమస్యను స్థానికులు కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే రైల్వే %×ూఔ% అధికారుల తో మాట్లాడుతూ 47వ డివిజన్ అన్ని ఏరియాల నుండి ఈ కాల్వ ద్వారానే వాటర్ వెళ్లాలని వారికి ఫిర్యాదు చేయడం జరిగింది వెంటనే రైల్వే %×ూఔ% సిబ్బంది మరియు మున్సిపాలిటీ సిబ్బంది ఆ ప్రాంతానికి చేరుకొని సానిటేషన్ వర్క్ క్లియర్ చేయడం జరిగింది ఇంత పెద్ద సమస్యను ఫిర్యాదు చేసిన వెంటనే క్లియర్ చేసిన %×ూఔ% సిబ్బందికి మరియు %+ఔవీజ% మున్సిపాలిటీ సిబ్బందికి 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపిన 47 డివిజన్ ప్రజలు ఈ కార్యక్రమంలో రైల్వే %ూణచీ% సివిల్ ఇంజనీర్ ఆఫీసర్ రామకృష్ణ %శ్రీశీష% ఆఫీసర్ దిగ్విజయ్ మున్సిపాలిటీ జవాన్ చంద్రమౌళి వెంకట స్వామి గారు వారి సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యవరం మధుకర్ వంశీ, సదానందం, బూడిది గడ్డ స్థానిక వాసులు ముస్తాక్ రాజేందర్ గారు వీరబాబు ఇబ్రహీం నర్సింగరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# యువతి ఆత్మహత్యాయత్నం మానవత్వం చూపిన వాహనదారులు



ఘట్కేసర్ జూన్ 24 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విబిఐటి ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థిని ఎన్ఎఫ్సీ నగర్ ఫ్లైఓవర్ మీది నుంచి ఆత్మహత్య చేసుకోవాలని దూకింది, అటుగా వెళుతున్న వాహనదారులు మానవత్వం తో గాయాలతో ఉన్న యువతిని పోలీసులు అంబులెన్స్ లో ఘట్కేసర్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపిన ఘాట్ కేసర్ సిఐ సైదులు.

# సోమిడిగ్రామదేవతశ్రీశ్రీశ్రీబొడ్రాయి 10వ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ జక్కులదంపతులు

నమస్తే హైదరాబాద్ (హనుమకొండ ప్రతినిధి ):కాజీపేట పట్టణం, 62వ డివిజన్ సోమిడీలో శ్రీశ్రీశ్రీబొడ్రాయి సోమిడీ గ్రామ దేవత 10వ వార్షికోత్సవంలో సందర్భంగా గ్రామదేవతను దర్శనం చేసుకుని బోనంసమర్పించి జక్కుల రమరవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్ అనంతరం ఈ సందర్భంగా కార్పొరేటర్ జక్కుల మాట్లాడుతూ ముందుగా కాజీపేట పట్టణ ప్రజలకు, 62వ డివిజన్ సోమిడీ ప్రజలకు గ్రామ దేవత బొడ్రాయి 10వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి గ్రామ దేవతలను వేడుకుంటూ కాజీపేట పట్టణ ప్రజలు, 62వ డివిజన్ ప్రజలు అనేక రంగాల్లో అభివృద్ధి చెందాలని అలాగే ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఉండాలని మనస్ఫూర్తి గ్రామ దేవతను వేడుకున్నారు.... ఈ కార్యక్రమంలో సుంచ చంద్రయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ మెరుగుబిరాజయ్యయాదవ్,



జక్కులబిమల్లేష్, బొలికొండబివెంకటేష్, రాజు, పాలడుగులబికిషన్, సుంచుబిఅశోక్, పెసరుబిరాజేష్, పాలడుగులబిశివ, కుమార్, అనిల్, జక్కులబినరసింహారాజు, మల్లేష్, బొందియాల్ రవి, అర్చకులు, భక్తులు, స్థానికులు, పాల్గొన్నారు

# రైతుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే ..సాధ్యం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం.



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 24 :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ ప్రకటించడం పట్ల సోమవారం మండల కేంద్రంలో తెలంగాణ తల్లి బొమ్మ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు చింతకుంట్ల వెంకన్న మాదిగ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ప్రతిపక్ష నాయకుల కుట్రలను ఛేదించి, ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేయడం గర్వించదగ్గ విషయమని అన్నారు .రానున్న రోజుల్లో ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు, నియోజకవర్గంలో సుమారు 3500 పైచిలుకు ఇందిరమ్మ ఇల్లు రానున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సాయశక్తుల కృషి చేస్తున్న మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు కు రుణమాఫీ చేయడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఐకమత్యంతో పనిచేసి అధిక స్థానాలు కైవసం చేసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ బొంకూరి సుమన్, కటకం సూరయ్య, కటకం వెంకటేశ్వర్లు కటకం కిష్టయ్య రమేష్ యాదవ్, యాకయ్య, భాస్కర్ నాయక్, బొంకూర్ రంజిత్ ,బొంకురి నాగయ్య, వెంకన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తిప్రతినిధి జూన్ 24 :రైతుల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమైందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ తుంగతుర్తి మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్ అన్నారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు పక్షపాతి అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రూ. 2 లక్షల రుణమాఫీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమైందన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారు. 2004 లో కరీంనగర్ లో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని అడ్డంకులు వచ్చినా తెలంగాణ ప్రజల 60 ఏళ్ల చిరకాల వాంఛ అయిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేశారన్నారు. అలాగే 2002లో డిసెంబర్ లో ఏసీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ పై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం తో ప్రజల హర్షిస్తున్నారన్నారు.

ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్




# 18 సం, లోపు బాలికలకు బాల్యవివాహాలు చేయరాదు...

## పంచాయతీ కార్యదర్శులు ,శకుంతల, వెంకటేష్



నమస్తే హైదరాబాద్ : 18 సం, లోపు బాలికలకు బాల్యవివాహాలు చేయరాదనీ పంచాయతీ కార్యదర్శులు ,శకుంతల, వెంకటేష్అన్నారు .సోమవారం కోనేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అప్పాయిపల్లి,శ్రీరంగపూర్ గ్రామాల్లో బాల్య వివాహాలు చేసేందుకు దగ్గర గా ఉన్న కుటుంబాల దగర కు వెళ్ళి బాల్య వివాహాలు చేయరాదని అవేర్నెస్ కల్పించడం జరిగింది.బాల్య వివాహం వలన కలిగేదుష్ఫలితాల గురించి వివరించడం జరిగినది. బాల్య వివాహం నిర్వహించిన యెడల వధువు యొక్క తల్లిదండ్రులకు మరియు బంధువులకు పడే శిక్ష:బాల్య వివాహ నిరోధక చట్టం 2006లోని 10వ సెక్షన్ ప్రకారం : బాల్య వివాహాన్ని నిర్వహించే, నిశ్చయించే లేదా ప్రోత్సహించే వ్యక్తికి రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించబడుతుంది మరియు ఒక లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడుతుంది.బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ,11 (1) సెక్షన్ ప్రకారం: తల్లిదండ్రులు లేదా సంరక్షకులు లేదా మరే ఇతర వ్యక్తి అయినా లేదా పిల్లలను సంరక్షించే బాధ్యతను కలిగి ఉన్న వ్యక్తి బాల్య వివాహాన్ని ప్రోత్సహించినా లేదా గంభీరంగా నిర్వహించేందుకు అనుమతించినా లేదా బాల్య వివాహానికి హాజరుకావడం జరిగినా లేదా అందులో పాల్గొనడం వంటి చేసినా అందుకుగాను రెండు సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్ష మరియు ఒక లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందనీ తెలియ జేయడం జరిగిందీ.ఈ కార్యక్రమంలో అప్పాయిపల్లి, శ్రీరంగాపూర్ గ్రామం చైల్డ్ మ్యారేజి ప్రొఫెషనల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శ లు వెంకటేష్, శకుంతల, అంగన్వాడీ కార్యకర్తలు సలేమ్మ ,సువర్ణ, ఆశా కార్యకర్తలు భాగ్యమ్మ. తేజశ్రీ. కోనేర్ సంస్థ కో ఆర్డినేటర్ లు ఆంజనేయులు. శ్రీనివాస్ యాదవ్.గ్రామ ప్రజలు రాము.శాలేశ్వరం. యాదయ్య.తది తరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో విజ్ఞప్తులు స్వీకరించిన కమీషనర్ త్రిలేశ్వర్ రావు




మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమీషనర్ త్రిలేశ్వర్ రావు ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతి పత్రాలను స్వీకరించారు. సుమారు 33 అర్జీలు అందాయని అధికారులు తెలిపారు. ప్రజా వాణిలో వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడమే ధ్యేయంగా తాము పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీనివాస్ రెడ్డి,ఏఈ బిక్షపతి, టిపిఓ అలీ పాష తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఎన్ఆర్ఐ వల్లపురెడ్డి రాం రెడ్డి

## మృతుని కుటుంబ సభ్యులకు రూ. 5వేల ఆర్థికసాయం అందజేత



ధర్మసాగర్ (నమస్తే హైదరాబాదు):ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామానికి చెందిన వల్లెపు బొందయ్య ఆదివారం ప్రొద్దున అనారోగ్యంతో మరణించగా వారికి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ వల్లపురెడ్డి రాం రెడ్డి అండగా నిలిచారు. ఆయన మృతి పట్ల తీవ్ర ద్రిగ్బంది చెందారు. వెంటనే వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం రామన్న యువసేన సభ్యుల ద్వారా మృతుని కుటుంబ సభ్యులకు రూ. 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈమేరకు రామన్న యువసేన సభ్యులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వల్లపు రెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పుట్ట కుమార్, కడియం యువసేన అధ్యక్షుడు గంటే కృష్ణ, మాజీ వార్డ్ మెంబర్ వల్లెపు వెంకటయ్య, మజ్జిగ లింగం, దేవరుప్పుల సుధాకర్, వల్లెపు మొగిలి, వల్లెపు శ్రీధర్ ,వల్లెపు రాజు, బిక్షపతి, వక్కల వేణు రామన్న యువసేన సభ్యులు పాల్గొన్నారు

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం

దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో రైతు రుణమాఫీపై రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఉప్పుల సురేష్ బాబు, మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్ మాట్లాడుతూ . కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో భాగంగా రైతులకి రెండు లక్షల రుణమాఫీకి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడంతో .దేవరుప్పుల మండల వ్యాప్తంగా రైతుల పక్షాన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం కష్టసుఖాలు తెలుసుకొని ఆరు గారెంటీలను అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో. మాజీ ఎంపీటీసీ సోమయ్య, మాజీ వార్డ్ నెంబర్ నిమ్మల గణేష్, దూడల రవి, బాస్వ జహంగీర్ , యాకన్న, గుంటి భీమేష్, కందుల భాస్కర్, మైసా రావు , పెద్ది సుమలత, మూతమ్మ, సోమక్క, పుల్లయ్య, రాముల, ఇద్దయ్య, బీరయ్య ,యాదయ్య ,ఎల్లయ్య, తదితరులు, పాల్గొన్నారు

# మేడిపల్లి ఎమ్మార్వో ను కలిసిన మేడిపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం..



మేడ్చల్ జిల్లా, మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) : మేడిపల్లి మండల ప్రింట్ మీడియా టి యు డబ్ల్యూ జే హెచ్ 143 నూతన కార్యవర్గం ఎన్నుకోబడిన సందర్భంగా అధ్యక్షుడు కార్యదర్శి ఆధ్వర్యంలో సోమవారం నాడు మేడిపల్లి ఎమ్మార్వో ను కలిసి కార్యవర్గాన్ని పరిచయం చేసి కమిటీ పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో హసీనా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గొడిశాల సోమయ్య గౌడ్ ,ప్రధాన కార్యదర్శి కొండపర్తి నాగభూషణాచారి, ఉపాధ్యక్షులు బండ నరసింహ, కోశాధికారి జిఎం కిషోర్, సంయుక్త కార్యదర్శి రాజపేట నవీన్ చారి కార్యవర్గ సభ్యులు, మల్లేష్ గౌడ్, రఘు, ప్రకాష్, బుచ్చిరెడ్డి,పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నమస్తే హైదరాబాద్ : ఇచ్చిన .మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.ఎస్సీ కన్వీనర్ సిరిపంగి శ్రీనివాసులు. మర్రిగూడ మండలం నల్లగొండ జిల్లా. 25.06.2024. కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపతి అని మరొక్కసారి నిరూపితమైంది .ఇచ్చిన మాట నిలబెట్టుకొని ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడానికి సర్వసిద్ధం చేశారు అని ఎస్సీ సెల్ కన్వీనర్ సిర్పంగి శ్రీనివాసు ఓ ప్రకటనలో తెలిపారు ప్రతి ఒక్క రైతుకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం కొరకై 31 వేల కోట్ల రూపాయలని ఇవ్వడం జరుగుతుంది ఇలాంటి సహకరించినటువంటి మంత్రులకు ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంక్ సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలి

### కెనరా బ్యాంక్ డివిజనల్ మేనేజర్ అభినవ్ గుప్తా



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 24: కెనరా బ్యాంకు సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి తేవాలని కెనరా బ్యాంక్ డివిజనల్ మేనేజర్ అభినవ్ గుప్తా వెల్లడించారు. సోమవారం మండల కేంద్రంలో ఈగ లక్ష్మయ్య నూతన గృహంలో కెనరా బ్యాంక్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుకు కావాల్సిన నూతన వరులను మొత్తం నూతన హౌస్ లో పొందుపరిచిన లక్ష్మయ్య ను అభినందించారు. గడిచిన 20 సంవత్సరములు సేవలందించి 160 కోట్ల పైచిలుకు టర్నోవర్ బ్యాంకు సాధించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో నూతన ఏటీఎం, 200 మందికి పైచిలుకు బ్యాంకు వినియోగదారులకు లాకర్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. వినియోగదారులు పూర్తిగా ఆన్లైన్ సేవను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్ రవి నాయక్, సిబ్బంది అశోక్ నవీన్ వెంకన్న వినియోగదారులు పాల్గొన్నారు

## కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ ని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి,ఎంపీ డాక్టర్ కడియం కావ్య.



నమస్తే హైదరాబాద్ (హనుమకొండ ప్రతినిధి) ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ నీ తెలంగాణ పిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మార్యదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ వరంగల్ కి మంజూరు అయిన సైనిక్ స్కూల్ ను పాత పద్ధతిలోనే (పాత విధి విధానాలతోనే) పనులు ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య వినతిపత్రం అందజేశారు. దీనిపై కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించారు.

## ఉద్యోగిని ఎమ్మెల్యే దుర్భాషలాడడం తగదు


- జడ్చర్ల ఎమ్మెల్యే పై చర్యకు ప్రభుత్వానికి వినతిపత్రం
- ఫరూక్ నగర్ రెవిన్యూ సిబ్బంది డిమాండ్



నమస్తే హైదరాబాద్ : మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండలం ఆర్.ఐ ఎం. వెంకట్ రెడ్డిని జడ్చర్ల ఎమ్మెల్యే జే. అనిరుధ్ రెడ్డి దుర్భాషలాడిన విషయంలో ఫరూక్ నగర్ రెవిన్యూ సిబ్బంది డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్ సింగ్ కు వినతి పత్రం సమర్పించారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకే కార్యాలయంలో అదనపు పని భారాన్ని మోస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డిని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తన నోటికి ఇష్టం వచ్చినట్టుగా దుర్భాషలాడడం బెదిరించడం మంచి పద్ధతి కాదని యదవ పలికారు. ఏదైనా తప్పు చేస్తే ప్రభుత్వం ద్వారా శిక్షించే అధికారం పాలకులకు అధికారులకు ఉందని అయితే వ్యక్తిగత ద్వేషంతో ఇలా చేయడం సరికాదని మీడియాతో రెవిన్యూ సిబ్బంది తెలిపారు. ఈ విషయంలో నిజా నిజాలు ప్రజలకు తెలిపి ఉ ద్యోగస్తుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయకుండా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు..

# పార్కు స్థలాన్ని కాపాడండి..

- మేడిపల్లి సర్వే నెం. 42 లోఅన్యాక్రాంతమవుతున్న పార్కు
- పార్కు స్థలం కాపాడి ఫెన్సింగ్ వేయించండి
- ప్రజావాణిలో కమిషనర్ కి వినతిపత్రం
- అందజేసిన మాజీ వార్డు మెంబర్ పల్లె బాలరాజు గౌడ్










మేడ్చల్ జిల్లా ,మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) : మేడ్చల్ జిల్లా పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి సర్వే నెంబర్ 42 లో 1979లో చేసిన లేఅవుట్ లోని భరత్ పురి కాలనీ (ఎస్వీఎం గ్రాండ్ హోటల్ వెనక )పెద్ద బావిని పూడ్చిన స్థలాన్ని పార్కు కింద కేటాయించిన స్థలంలో పార్క్ సూచిక బోర్డు ను నాటి మేడిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏర్పాటు చేశారని.కాలక్రమేణా భూముల విలువ పెరగడంతో కోట్ల విలువ చేసే పార్కు స్థలాలపై కబ్జాకోర్ల కన్నుబడి భూ దళారుల మాయజాలంతో అన్యాక్రాంతమవుతున్నాయని, ప్రస్తుతం కార్పొరేషన్ గా మారిన నేపథ్యంలో భవిష్యత్ తరాలకు కావలసిన మౌలిక అవసరాలకు ప్రభుత్వ, పార్కు స్థలాలు ఎంతో అవసరమని వాటిని కాపాడవలసిన బాధ్యత మున్సిపల్ అధికారులు, పాలక మండలి పై ఉందని మాజీ వార్డ్ మెంబర్ పల్లె బాలరాజు గౌడ్ అన్నారు. సోమవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో మేడిపల్లి సర్వే నెం.42 భరత్ పూరి కాలనీ లోని " పార్కు స్థలాన్ని కాపాడి ఫెన్సింగ్ వేయించాలని కమిషనర్ కు పల్లె బాలరాజు గౌడ్ ఈ సందర్భంగా వినతిపత్రం అందజేశారు.

# సామాన్యుడు హైదరాబాద్‌లో బతకగలడా..?




నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్ మహా నగరంలో ఇంటి అద్దెలు బాగా పెరిగిపోయాయి. నగరంలోనే కాదు%ౌ%నగర శివార్లలోనూ ఇదే పరిస్థితి. విద్యాసంస్థలు, ఐటీ కంపెనీలు, ఆస్పత్రులు, ప్రైవేట్ కంపెనీలకు దగ్గరగా ఉండే ప్రాంతాల్లో అద్దె ఇళ్లకు డిమాండ్ బాగా పెరిగింది. ఒక ఏరియాకు ఇది పరిమితం కాలేదు. ప్రతి ప్రాంతంలోనూ ఇదే పరిస్థితి. దీంతో ఎక్కడ చూసినా అద్దె ఇంటికి డిమాండ్‌తో పాటు రెంట్లు విపరీతంగా పెరిగాయి.కరోనా సమయంలో ఐటీ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోం ఉండడంతో చాలామంది సొంత ఊళ్ళకు వెళ్లిపోయారు. దీంతో నగరంలో చాలావరకు టూలెట్ బోర్డులు కనిపించేవి. అయితే ఆ తర్వాత ఉద్యోగులు తిరిగి ఆఫీసులకు హాజరవుతున్నారు. దీంతో ఐటీ ఆఫీసులకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లోని అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, ఇండిపెండెంట్ హౌస్‌లు హాట్ కేకుల్లా మారాయి. బైట్: హేముకరోనా తర్వాత ఇంటి అద్దెలు కొన్నిచోట్ల రెట్టింపు అయ్యాయి. గచ్చిబౌలి, కొండాపూర్, మియాపూర్, కూకట్‌పల్లి ప్రాంతాల్లో ఇంటి అద్దెలు ఆరు నెలల కాలంలో 15 శాతానికి పైగా పెరిగాయి. బేగంపేట్, ప్రకాష్ నగర్,సోమాజిగూడ, పంజాగుట్ట బోయిన్పల్లి,మారేడుపల్లి, అల్వాల్ ప్రాంతాల్లో 20 నుండి 25శాతం అద్దె లు పెరిగాయి. ఎప్పటికప్పుడు పెరుగుతున్న ఇంటి అద్దెలు సామాన్యుల నడ్డి విరుస్తున్నాయి. జీతాలు తప్ప అన్ని పెరుగుతున్నాయంటూ ఆవేదన వ్యక్తం చేసే సగటు జీవి%ౌ%ఈ రెంట్ షాక్ తట్టుకోలేక శివారు ప్రాంతాలకు వెళితే%ౌ%అక్కడ కూడా అద్దెలు పెంచేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.

**డబుల్ బెడ్‌రూమ్ అద్దె 25 వేలు**

ఓ అధ్యయనం ప్రకారం కొన్ని ప్రాంతాల్లో ఇంటి రెంట్లు గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మొదటి మూడు నెలల కాలంలోనే పది నుంచి పదిహేను శాతం పైగా పెరిగాయి. గతంలో 10, 15 వేలకు నగరంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అద్దెకు లభించేవి కానీ ఇప్పుడు 20 నుంచి 25 వేల పైగా ఖర్చు చేస్తే దొరకని పరిస్థితి.

**శివార్లలోనూ పెరిగిన డిమాండ్**

నగర శివారు ప్రాంతాల్లో%ౌ%సింగిల్ బెడ్ రూం ఇంటి అద్దె ప్రస్తుతం 7 వేల నుంచి 9 వేల రూపాయల వరకు ఉంది. డబుల్ బెడ్ రూం అద్దె 11 వేల నుంచి 15 వేల వరకు ఉంది. మధ్యతరగతి ప్రజలు, చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకునేవాళ్లు అద్దెలు తక్కువగా ఉన్న ప్రాంతాలకు మారుతున్నారు. శివారు ప్రాంతాలైన బోడుప్పల్, పీర్జాదిగూడ, హయత్ నగర్, ఎల్బీనగర్, నిజాంపేట్, బండ్లగూడ జాగీర్ తదితర ప్రాంతాల్లో అద్దె ఇళ్ళకి డిమాండ్ పెరిగింది.

**అద్దెని షేర్ చేసుకుంటున్న వైనం**

శివారు ప్రాంతాల నుంచి ఐటీ ఆఫీసులకు వెళ్లడం కష్టమని భావించిన కొందరు సాఫ్ట్ వేర్ ఉద్యోగులు విదేశాల్లో మాదిరిగా డబుల్ , ట్రిపుల్ బెడ్ రూమ్ ఫ్లాట్లను పంచుకుంటున్నారు. ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలతో ఉండేందుకు ఆసక్తి చూపుతున్నారు. మరికొందరు పేయింగ్ గెస్ట్‌లుగా ఉంటూ అద్దె భారాన్ని తప్పించుకుంటున్నారు. అద్దె ఇళ్లకు డిమాండ్ పెరగడంతో యజమానులు ఏటా అద్దెలు పెంచుతున్నారు. భవిష్యత్తులో ఔటర్ రింగ్ వెలుపల కూడా అద్దెకు ఇళ్లు దొరకడం కష్టంగా మారే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## బడుగు బలహీనుల వర్గాలకు అండ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి. -దేవరుప్పుల ఐలయ్య.



నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో బడుగు బలహీనవర్గాలకు అండ ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవిని ఇవ్వాలని ఓబీసీసెల్ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పుల ఐలయ్య విజ్ఞప్తి చేశారు.బడుగు బలహీన వర్గాల ప్రతినిధిగా, యువతరం నాయకునిగా ఐలయ్యకు అవకాశం దక్కాలని ఆయన చెప్పారు. ఆలేరు ప్రాంత సమగ్ర అభివృద్ధిని ఆకాంక్షిస్తూ సిఎం రేవంత్ రెడ్డి ఐలయ్యకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని, నియోజకవర్గ ప్రజలంతా ఐలన్నను మంత్రి హోదాలో చూడాలని వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారని అన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..